
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నెరవేరుతున్న కోవూరు ఎమ్మెల్యే హామీలు



**కోవూరు, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలిచిన తర్వాత కోవూరుకు వచ్చిన సమయంలో స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆ సముదాయంలో ఉన్న బాలిక వసతి గృహ ప్రాంతంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని విద్యార్థులకు గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా గత నెలలో జరిగిన సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశంలో కూడా వైద్యులు కమిటీ సభ్యులు ఈ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఎంతో అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ మేరకు గురు వారం వీపీఆర్ ఫౌండేషన్ సంబంధించిన ఉద్యోగులు సామాజిక ఆరోగ్య కేంద్రం, బాలిక వసతిగృహ సముదాయంలోని వచ్చివాటర్ప్లాంట్ సంబంధించిన మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఇటు బాలికలు, అటు వైద్యులు, రోగులు కోవూరు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ఆస్ట్రా ఏఎల్ని ఆవిష్కరించిన వేమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త-వైద్యం** ఆస్ట్రా ఏఎల్ అనే సరికొత్త ఫీచర్ను నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం నగరంలోని స్థానిక హరినాథపురం నందు గల వీబీఆర్ కార్యాలయంలో అంతర్జాలం ద్వారా ఫీచర్ను విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీవీఆర్ మాటాడు తూ ఆస్ట్రా ఏఎల్ ద్వారా విద్యార్థులు తమ సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు సులభమైన సమ్మతంతమైన జవాబును అందిస్తుందని, ప్రతి విద్యార్థి ఈన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ఫీచర్ను అందించిన టీం లీడర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. .టీం లీడర్ దాసరి ప్రసాద్ మాట్లాడుతూ వేమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి మార్గదర్శకత్వంలో ఎనిరెడ్స్ టీమ్ అభివృద్ధి చేసిన ఆస్ట్రా ఏ ఎల్ సందేహ పరిష్కార ఫీచర్రూపొందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అత్యాధునిక ఫీచర్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు తక్షణ స్పందనతో తమ సందేహాలను పరిష్కరించుకునే అవకాశం పొందుతున్నారన్నారు.

## జగన్ బెయిల్ని రద్దు చేయండి



**నెల్లూరు, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశంతోనే మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నేను హిందుస్తా ఉంచుకొని జగన్ బీర్లు వెంటనే రద్దు చేయాలని సుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ 16 నెలల జైలులో ఉండి 11 ఏళ్లుగా బెయిల్ మీద తిరుగుతున్నా జగన్మోహన్రెడ్డి.. రాజకీయ లబ్ది కోసం రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చావును అడ్డంపెట్టుకున్న జగన్మోహన్రెడ్డి రాప్తాడులో బలప్రదర్శన చేశాడని విమర్శించారు. పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్పై కేసు నమోదు చేసి బెయిల్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బెయిల్పై బయట ఉన్న జగన్మోహన్రెడ్డి తన బెదిరింపులతో సాక్షులను ఇండైరెక్ట్గా బెదిరిస్తున్నట్లే ఉందన్నారు. హెలికాప్టర్ విండ్ షీల్డ్ విరిగిపోయిందని అనేది డ్రామా అని, ముందు అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఆయన రోడ్డు మార్గంలో బెంగుళూరు వెళ్లారన్నారు. ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో జగన్ మరో సారి ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నాడని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మామిడాల మధు, పిట్టి సత్యనాగేశ్వరరావు, కువ్వారపు బాలాజీ, అంచూరి శ్రీనివాసులు నాయుడు, తంబి సుజన కుమార్,షేక్ జహీర్, కమతం ప్రశాంత్ కుమార్,గంగవరం నాని,కొకు మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధీపురం గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**సంగం ఏప్రిల్ 10 (ప్రభాతవార్త** మండలం సిద్ధీపురం గ్రామపంచాయితీలో వేసవి దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి ,గ్రామ సర్పంచ్ బుర్రప్రసన్న, పంచాయితీ కార్యదర్శి కె .శ్రీనివాసులురెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ దూదల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

## పన్నుల వడ్డీమాఫీ లో 50 శాతం రాయితీ పొడిగింపు

**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని యుఎల్బిలలో 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను (భవనాలు మరియు ఖాళీ భూములు) బకాయిలపై సేకరించిన వడ్డీలో 50 మాఫీకి గడువును 30.04.2025 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.

# నగరంలో దారుణ హత్య



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** చిన్నపాటి ఘర్షణ చివరికి ఒక యువకుడి ప్రాణాన్ని తీసుకుంది. వివరాల్లోకి వెళితే... ప్రకాశం జిల్లా కు చెందిన వాసు (28) గత కొన్ని ఏళ్లుగా స్థానిక పొదలకూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతనికి స్థానికంగా ఉన్న కొంతమందితో వివాదం ఉంది. ఈ క్రమంలో బుధవారం ఇదే ప్రాంతానికి చెందిన ఒక యువకుడు పై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సదరు యువకుడు తన స్నేహితులైన మణికంఠ, లోకేష్, వినయ్లకు తెలిపాడు. అప్పటికే వాసు పై కక్షగట్టిన సదరు యువకులు బుధవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాసుని బలవంతంగా తీసుకెళ్లి ప్రగతి నగర్ ఏ బ్లాక్ వద్ద చెరువు సమీపంలో దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే ఉన్న చెత్తకుప్పలో వేసి పైన చెత్త కప్పారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హత్య విషయం వెలుగు చూసింది. వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వరకట్నం కోసం భార్యను చంపిన భర్త

**విడవలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వరకట్నం కోసం భార్యను చంపిన భర్త ఈ ఘటన విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులకు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరు మండలం తాడిచెట్లపాలెం గ్రామానికి చెందిన సుగుణ 2001 సంవత్సరంలో పెద్దపాలెం గ్రామానికి చెందిన హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరకట్నం వేధింపులలో సుగుణ(24)మృతి చెందింది. సంఘటన స్థలాన్ని డి.ఎస్.పి.శ్రీనివాసరావు,తహసిల్దార్చంద్రశేఖర్పర్యవేక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి. నరేష్ తెలిపారు.

## కండలేరులో47.253 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), ఏప్రిల్ 10 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో గురువారం ఉదయం 6 గంటలకు 47.253 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1420 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

# రెవెన్యూ సమస్యలపై, పరిష్కరించేందుకు కృషి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు తలెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్వో ఉదయ భాస్కర్ రావు, ఆర్డీవోలతో కలిసి రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలపై కూలంకషంగా చర్చించారు. పలు పరిశ్రమలు, విద్యాసంస్థల ఏర్పాటుకు భూముల కేటాయింపు, ప్రైవేటు పట్టా భూములను నిషేధిత 22ఎ నుంచి తొలగించుట, రీసర్వే సమస్యలు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, వెబ్ల్యాండ్లో ఎదువుతున్న సాంకేతిక సమస్యలు, అసైన్మెంటు భూముల కేటాయింపు, మ్యూటేషన్లు, పివోటి, ఇనాం యాక్ట్ల వర్తింపు, భూముల రిజిస్ట్రేషన్లో తలెత్తుతున్న సమస్యలు, చట్టపరంగా భూసమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న పలు అంశాలను తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రెవెన్యూ అధికారులు సూచించిన ప్రతి సమస్యపై కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. చట్టపరంగా, సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ చట్టాలకు లోబడి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూలో మ్యూటేషన్లు సక్రమంగా జరిగితే 99 శాతం రెవెన్యూ సమస్యలు వచ్చే అవకాశం ఉండదన్నారు. తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సమస్యను సక్రమమైన పద్ధతిలో పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చట్టపరంగా ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి గాని, జేసీ దృష్టికి గాని తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి నాగశేఖర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, తహశీల్దార్లు, డిటిలు, ఆర్ఐలు, విఆర్వోలు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేయండి

❖ ఇప్పటివరకు దాదాపు 6,400 వినతలు.. ❖ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** సమాజంలో అట్టడుగున ఉన్నవారి చేయాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ లతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 6,400 వినతలు అందాయన్నారు. ఇందులో 2, 582 వినతులు ప్రతి బుధవారం తాము నిర్వహించే ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చినవని వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నోరులేని గిరిజనులు అనేకమంది ఉన్నారని వారిలో అర్హతలు ఉండి కూడా పెన్షన్లు, ఇళ్ళు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. వారికి సత్వరమే ఆధార్ కార్డులు అందించి తద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో రెవిన్యూకి సంబంధించిన భూ సమస్యలే అధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేకంగా సమావేశమైనందుకు వారికి తమ ధన్యవాదాలన్నారు. భూ సంబంధ సమస్యలను త్వరలోనే పరిష్కరించి అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ తగువిధంగా శిక్షిస్తామన్నారు. ప్రతివారం మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు.

❖ **సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆనంద్ దిశానిర్దేశం** జిల్లా కలెక్టర్ రెవిన్యూ సమస్యలను అర్జీల వారీగా పరిశీలించి సంబంధిత తహసిల్దార్లకు తగు ఆదేశాలు జారీజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలోగా అర్జీలను పరిష్కరించాలని తహసిల్దార్లకు దిశా నిర్దేశం చేశారు. భూ సంబంధ సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసులను గమనంలోకి తీసుకొని నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. అనాథరైజ్డ్ లే అవుట్ల విషయంలో నుడాకి తెలియజేసి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ స్థలాలను ఆక్రమించుకొని లేఅవుట్లు వేసి ఉంటే వాటిని గుర్తించి తదనగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసిన వెంటనే అవసరాన్ని బట్టి నరేగా జాబ్ కార్డులు కూడా మంజూరు చేయాలన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని గిరిజనులకు వాటిని అందించే ఏర్పాట్లు చేయాలని అప్పుడే దీపం 2 పథకం వర్తిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, ఆర్డీఓ అనూష, జెడ్పి సి ఇ ఓ విద్యా రమ, డి యం హెచ్ ఒ సుజాత, సమగ్ర శిక్ష ఎపిఒ వెంకట సుబ్బయ్య, డిపిఒ శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి గంగా భవాని, సర్వేపల్లి నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

❖ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన హామిలు అమలు చేయమని బహిరంగంగా ప్రశ్నిస్తే వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లాలోని పలు నియోజకవర్గాల కన్వీనర్లు, ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కన్వీనర్లతో కలసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత 10, 15 రోజుల నుంచి నెల్లూరు జిల్లాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అమలు చేయాల్సి న సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామిలపై ఆయన ప్రశ్నిస్తుండడంతో ఇలా ఆయనపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు. తొలుత ఒక ఆరోపణ చేయడం, దానిని మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసులు నమోదు చేయించడం వంటి పనులు చేస్తున్నారని అన్నారు. పోసాని మీద కూడా ఇలాగే చేశారని, వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయలేక ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి దానిని సెన్సేనల్ చేసి ప్రజలకు పక్కదారి పట్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో ఇదొక భాగమని భావిస్తున్నామని, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక సభలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పనులు చేయవద్దని చెప్పారని, వైఎస్సార్సీపీకి 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని, వారందరికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందకూడదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవెన్యూ నష్టాలు తగ్గించాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టారని, నెల్లూరుజిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెటితే 10 నెలల వ్యవధిలో జరిగిన దోపిడి మీకే తెలుస్తుందన్నారు. ఇసుక, మైనింగ్, మట్టి ఇలా అన్ని చోట్ల జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు. కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పార్టీలో ఎవరైతే బలమైన గొంతు వినిపిస్తున్నారో, కూటమి ప్రభుత్వ పాలన ఎండ కడుతున్నారో వారిని భయపెట్టడానికి అక్రమ కేసులు పెట్టి పోలీస్ డిపార్ట్మెంట్ని, అధికారులని ఎన్ని రకాలుగా వాడుకుంటుందో దానికి కాకాని గోవర్ధన్ రెడ్డిని వేధిస్తున్న తీరు ప్రత్యక్ష ఉదాహరణ. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిని ఏ విధంగా వేధించారో ఇప్పుడు నెల్లూరు జిల్లాలో బలమైన వ్యక్తిగా ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్న కాకాని గోవర్ధన్ రెడ్డి పైనే కాకుండా వారి కుటుంబ సభ్యుల పైన కూడా కేసులు పెట్టి వేధించడం ఏదైతే జరుగుతుందో దానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరం ఖండిస్తున్నాము. గతంలో ఎన్నడూ చూడని ఇటువంటి కక్షపూరిత రాజకీయాన్ని కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు మరి నాయకులు నేర్పిస్తున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అవి అమలు చేయలేని పరిస్థితిలో ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇటువంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వారి శాసనసభ్యులు ఎన్ని రకాలుగా దోచుకు తింటున్నారో అందరూ చూస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో అక్రమ మైనింగ్, సముద్రపు ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం లాంటివే కాకుండా మా కావలి నియోజకవర్గంలో బెట్టింగులు, క్యాసినో టైపు గేమ్స్ పెట్టి ఏ విధంగా ఆడిస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం. కాకాని గోవర్ధన్ రెడ్డి మీద కానీ భవిష్యత్తులో మా మీద కానీ అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదు. ప్రజలందరూ మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి ఎదురు చూస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లో వచ్చినా, 2028లో వచ్చినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి జగనన్నకు న్యాయం చేయాలని చూస్తున్నారు. కాబట్టి ఈరోజు మీరు చేసే ఈ కార్యక్రమాలు మళ్లీ మీకే ఎదురవుతాయని గుర్తుంచుకోండి. కక్షపూరిత రాజకీయాలు చేస్తే అవి తిరిగి మీ మెడకు కూడా చుట్టుకుంటాయని మర్చిపోవదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి , అశిత్ రెడ్డి, మండల కన్వీనర్లు పిచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయరహదారి పక్కన హోటళ్ల ముందు బహిరంగంగా మద్యం



**మనుబోలు ఏప్రిల్ 10 ప్రభారవార్త** రోడ్లపైన హోటళ్ల ముందు ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలపడం మనం నిత్యం చూస్తూనే ఉంటాం వాటిపై అనేక కథనాలు వస్తునేవుంటాయి దానిని ఎవరూ పట్టించుకోక పోవటంతో ఒక మెట్టు పైకి ఎక్కి మమల్ని ఎవరు అడిగేది అన్నట్టు రోడపైన ముఖ్యంగా జాతీయ రహదారి పక్కన జన సంచారం హోటళ్ళు దుకాణాల ముందే ఇలా బహిరంగంగా మద్యం సేవించడాన్ని ఇప్పుడు చూస్తున్నాం ప్రతి వీధిలో బెల్టు షాపులు తెరుస్తుంటే ఇంకా ప్రజలు సైతం విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుం టే అధికారులు పట్టించుకోకపోవడం తో ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ప్రభుత్వాలపై పలు విమర్శలకు దారితీస్తున్నాయి ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వసంతోత్సవాలలో శేషవాహనంపై పెంచలస్వామి



**పెంచలకోన (రాపూరు), ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వసంతోత్సవాలలో బాగంగా రెండవ రోజైన గురువారం స్వామి వారికి శేషవాహన సేవ నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 8 గంటలకు విశేష పూజలు,ఆగ్ని ఆరాధన నిర్వహించారు. 10 గంటలకు స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు,నెయ్యి,తేనే.పంచదార వంటి వాటితో పాటు పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి శేషవాహన సేవ నిర్వహించారు.స్వామి వారిపూజా కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా పెనుబర్తి గ్రామానికి చెందిన బండి రాఘవ రెడ్డి, జయలక్ష్మీ, బండి పెంచలనరసా రెడ్డి,అనంత లక్ష్మీ,బండి తిరిపాల్ రెడ్డి,తేజలు వ్యవహరించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎఇ వినోద్, సిబ్బంది వెంకటసుబ్బయ్య ,నరసింహా, హర్షా,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి,వెంకట బాలజీ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వా మి, సాయి స్వామి తదిత రులున్నారు.

